quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 327 | గురువారం 22 ఆగస్టు 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## శవాల అమ్మకం



కోల్‌కతా హత్యాచార కేసులో విస్తుపోయే వాస్తవాలు

వెలుగులోకి వస్తున్న కాలేజీ మాజీ చీఫ్ అక్రమాలు

అన్‌క్లెయిమ్‌డ్ శవాల అమ్మకం జరిగినట్లు గుర్తింపు

వైద్య కళాశాల మాజీ చీఫ్ సందీప్ ఘోష్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

7



ఆర్ఆర్ఆర్ భూసేకరణ

# వేగం పెంచండి

ఏరోజుకారోజు... వివరాలు అందించాలి

దక్షిణ ప్రాంతంలో భూసేకరణకు దిగాలి

ఫ్యూచర్ సిటీకి రేడియల్ రోడ్లు తదితర పనులపై ఆరా

ట్రిపుల్ఆర్‌పై సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు



**హైదరాబాద్, ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) కోసం భూసేకరణను పారదర్శకంగా, వేగంగా చేపట్టాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏంటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు తాజా సమాచారం తనకు అందజేయా లన్నారు. ఆర్ఆర్ఆర్ ప్రగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. భూ సేకరణ వేగం మిగతా 2లో..

జన్వాడ ఫామ్ హౌస్

## లీజుకు తీసుకున్నా

జన్వాడ ఫామ్‌హౌజ్ నాది కాదు

నాకు సొంతంగా ఫామ్‌హౌజ్‌లు లేవు

అది అక్రమమైతే దగ్గరుండి కూల్చేయిస్తా

మంత్రుల పామ్ హౌజ్‌ల నుంచే కూల్చివేతలు సాగాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



**హైదరాబాద్, ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** జన్వాడ ఫామ్ హౌస్ అక్రమంగా ఉంటే కూల్చేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, అది కేవలం తాను లీజుకు మాత్రమే మిగతా 2లో..

జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేతపై



## స్టే ఇవ్వలేం

కూల్చివేతలపై హైడ్రా పరిధిని ప్రశ్నించిన హైకోర్టు

**హైదరాబాద్, ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** జన్వాడ ఫాంహౌస్ కూల్చొద్దంటూ ప్రదీప్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఫాంహౌస్ కూల్చివేయకుండా స్టే ఇవ్వడానికి నిరాకరించిన ఉన్నత న్యాయస్థానం.. నిబంధనల ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించింది. వాదనల సందర్భంగా హైడ్రాకు ఉన్న పరిధి గురించి చెప్పాలని ఏఏజీ ధర్మాసనం సూచించింది. హైడ్రా కూల్చివేతలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. ఇప్పటి వరకు హైడ్రా ఎన్ని కట్టడాలు కూల్చివేసింది, ప్రతి కూల్చివేతలోనూ నిబంధనలు పాటించారా? దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని ఏఏజీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిని నిర్ణయించారా? అని ప్రశ్నించింది. హైదరాబాద్ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోందని, ఆక్రమణలు ఎక్కువయ్యాయని ఏఏజీ కోర్టు దృష్టికి తెచ్చారు. ఆక్రమణలకు గురవుతున్న ప్రభుత్వ భూములు, పార్కులు, చెరువులను రక్షించడానికి హైడ్రా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. స్థానిక మిగతా 2లో..

రుణమాఫీ హామీ

## బూటకం

రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ

ప్రభుత్వం అర్థసత్యాలు, అసత్యాలను చెబుతోంది

మంత్రుల మాటల్లోనే పొంతన లేకుండా పోయింది

ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు మండల కేంద్రాల్లో ధర్నాలు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు

**హైదరాబాద్, ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన రూ.2 లక్షల రుణమాఫీ హామీ బూటకమని.. రుణమాఫీ మొత్తం దగా, మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మిగతా 2లో..

దేశంలో జనగణనకు

## రంగం సిద్ధం



వచ్చే నెలలోనే ప్రారంభించే అవకాశం

**న్యూఢిల్లీ, ఆగస్ట్21:** దేశంలో సుదీర్ఘ కాలంగా వాయిదా పడుతూ వస్తున్న జనాభా లెక్కల కార్యక్రమం ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ప్రారంభం కానున్నట్లు సమాచారం. పదేళ్లకు ఒకసారి చేపట్టే ఈ కార్యక్రమాన్ని 2021లోనే నిర్వహించాల్సి ఉంది. అయితే.. అప్పుడు కొవిడ్ వ్యాప్తి దృష్ట్యా వాయిదా పడింది. అప్పటి నుంచి పలు కారణాలతో జన గణన వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా వచ్చే నెల నుంచి దీన్ని చేపట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సెప్టెంబర్‌లో ప్రారంభమైతే.. కొత్త సర్వే పూర్తి కావడానికి దాదాపు 18 నెలలు పట్టే అవకాశమున్నట్లు పేర్కొన్నాయి. ప్రధాని కార్యాలయం నుంచి తుది ఆమోదం రావాల్సి ఉందని వెల్లడించాయి. జన గణనను చేపట్టే కేంద్ర హోంశాఖ, కేంద్ర గణాంకాల శాఖలు కాల పరిమితిని నిర్ణయించాయని.. 2026 మార్చి నాటికి 15 సంవత్సరాల డేటాను విడుదల చేయాలని లక్ష్యంగా మిగతా 2లో..

రూ.2 లక్షల రుణమాఫీ

## అమలు చేశాం

అందని వారు అధికారులను సంప్రదించాలి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



**ఖమ్మం, ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అప్పుల్లో ఉన్నా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు 22 లక్షల రైతు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ చేశామని చెప్పారు. ఆధార్, మిగతా 2లో..

శ్రీరాంసాగర్‌కు భారీగా

## వరదనీరు



7

## విస్ఫోటనం... విషాదం



2

మరో 60 మందికి తీవ్రగాయాలు

క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

అచ్యుతాపురం సెజ్‌లో రియాక్టర్ పేలి 17మంది మృతి

కశ్మీర్ ఎన్నికలపై

## బీజేపీ దృష్టి

కిషన్‌రెడ్డి, రాంబాధవ్‌లకు ఎన్నికల బాధ్యతలు



7

పర్యాటక కేంద్రంగా

## నేలకొండపల్లి

భక్తరామదాసు ధ్యానమందిరం ప్రారంభించిన మంత్రి పొంగులేటి



7

## నీది కాకుంటే యాగీ ఎందుకు?

జన్వాడ ఫావమ్ హౌజ్ కూల్చివేతలపై కేటీఆర్‌కు సూటిప్రశ్న

పేదల ఇళ్లను కాదు.. దొరబాబుల ఇళ్లను హైడ్రా కూల్చాలి

పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకుంటామన్న బండి సంజయ్



7లో..

భర్త వీర్య సేకరణకు

## అనుమతి

కేరళలో అరుదైన తీర్పునిచ్చిన కోర్టు

**తిరువనంతపురం,ఆగస్ట్21 :** భర్త వీర్యాన్ని భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరుచుకోవచ్చని కేరళ హైకోర్టు ఓ కేసు విచారణ సందర్భంగా సంచలన తీర్పునిచ్చింది. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తన భర్త విషయంలో ఓ భార్య అభ్యర్థన మేరకు కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. కేరళలో కొన్ని రోజుల క్రితం భర్త తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. భర్త ఆరోగ్యంపట్ల కలత చెందిన భార్య.. సంతానానికి నోచుకోలేదని బాధపడేది. ఈ క్రమంలో భర్త ఆరోగ్యం మరింత క్షీణించసాగింది. భర్త ప్రస్తుతం ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన భర్త నుంచి సంతానాన్ని మిగతా 2లో..

ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్‌కు

## ఉత్తమ ర్యాంక్

సత్తాకు ఇది నిదర్శనమని అభినందించిన ప్రధాని మోదీ



7

quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 327 | గురువారం 22 ఆగస్టు 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## శవాల అమ్మకం



కోల్‌కతా హత్యాచార కేసులో విస్తుపోయే వాస్తవాలు

వెలుగులోకి వస్తున్న కాలేజీ మాజీ చీఫ్ అక్రమాలు

అన్‌క్లెయిమ్డ్ శవాల అమ్మకం జరిగినట్లు గుర్తింపు

వైద్య కళాశాల మాజీ చీఫ్ సందీప్ ఘోష్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

7

# విస్ఫోటనం... విషాదం



## అచ్యుతాపురం సెజ్‌లో రియాక్టర్ పేలి 17మంది మృతి

### మరో 60 మందికి తీవ్రగాయాలు

### క్షతగాత్రులను ఆస్పత్రికి తరలింపు

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు



**విశాఖపట్టణం, ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** అచ్యుతాపురం సెజ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో 17మంది చనిపోగా.. మరో 60 మందికిపైగా తీవ్ర గాయాలు అయ్యాయి. అచ్యుతాపురం సెజ్ లోని ఎసెన్సియా కంపెనీలో రియాక్టర్ పేలి ప్రమాదం సంభవించిది. ఈ ప్రమాదంలో గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి, స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. మధ్యాహ్నం భోజన సమయంలో ప్రమాదం జరగడంతో పెను ప్రమాదం కాస్త తప్పింది. ఎసెన్సియా కంపెనీలో రియాక్టర్ పేలిన ఘటనలో చల్లపల్లి హారిక (24), పూడి మోహన్ (23), దుర్గా ప్రసాద్, చిన్నారావులు మరణించారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన క్షతగాత్రుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం అనకాపల్లి ఉష ప్రైమ్ ఆసుపత్రికి తరలించి, వారికి చికిత్సను అందిస్తున్నారు. వారిలో చంద్రశేఖర్ అనే వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక ఘటనా స్థలానికి చేరుకుంది. 15 ఫైరింజన్లతో మంటల్ని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. మరో రియాక్టర్ పేలే అవకాశం ఉందని అధికారులు

మిగతా 2లో..

### మంగళగిరి మాజీ ఎమ్మెల్యే

# ఆళ్లకు షాక్

### రాజకీయ కక్షల కోసం కోర్టులను వేదికగా చేసుకోరాదు

### ఓటుకు నోటు కేసులో ఘాటుగా స్పందించిన సుప్రీం

### చంద్రబాబును కేసులో చేర్చాలన్న పిటిషన్ కొట్టివేత



**న్యూఢిల్లీ, ఆగస్ట్21 :** రాజకీయ కక్షలు తీర్చుకునేందుకు కోర్టులను వేదికగా చేసుకోవడంపై సుప్రీం ధర్మాసనం ఆగ్రమం వ్యక్తం చేసింది. తెలంగాణలోని ఓటుకు నోటు కేసులో సుప్రీంకోర్టుకు వెళ్లిన మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామక్రిష్ణా రెడ్డికి గట్టి షాక్ తగిలింది. ఆయన వేసిన రెండు పిటిషన్లను ధర్మాసనం కొట్టేసింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు పాత్రపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తూ.. ఆళ్ల రామక్రిష్ణారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ ను ధర్మాసనం కొట్టేయడమే కాకుండా ఆళ్ల రామక్రిష్ణా రెడ్డిని కూడా మందలించింది. ఆ విషయంలో గతంలో హైకోర్టు

మిగతా 2లో..

### ఎమ్మెల్సీగా

# బొత్స ప్రమాణం

### మండలిలో విపక్ష నేతగా నియామకం

### సమస్యలపై పోరాడుతామన్న బొత్స



**అమరావతి,ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా ప్రమాణం చేశారు. మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు తన చాంబర్‌లో బొత్సతో ప్రమాణం చేయించారు. ఆ వెంటనే బొత్సను మండలిలో విపక్షనేతగా ప్రకటించారు. దీంతో ఆయన ప్రతిపక్ష నేత పాత్రను పోషించనున్నారు. అనంతరం

మిగతా 2లో..

# శాంతి భద్రతల విషయంలో రాజీలేదు

### పోలీసు సిబ్బందిలో అలసత్వాన్ని సహించేది లేదు


### ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే చివరి రోజు కావాలి

### విచారణలో పోలీసులు ఆలస్యం చేస్తే నేనే ఘటనా స్థలానికి వెళతా!

### డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠినంగా వ్యవహరించండి

### గంజాయి, డ్రగ్స్ తరిమేయండి

### హోం శాఖలో రివ్యూలో నారా చంద్రబాబు



**అమరావతి,ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** రాష్ట్రంలో పోలీసింగ్ లో స్పష్టమైన మార్పు కనిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నేరం చేస్తే శిక్ష తప్పదు అనే భయం కనిపించేలా పోలీసు శాఖ పనిచేయాలని సీఎం అన్నారు. నేరం జరిగిన తరువాత నేరస్తులను పట్టుకోవడం, శిక్షించడం ఒక ఎత్తు అయితే...అసలు నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాలని సిఎం అన్నారు. ప్రజల భద్రతకు ఒక భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పనిచేయాలని.... పూర్తిస్థాయి శాంతి భద్రతలతో మళ్లీ ప్రశాంతమైన రాష్ట్రంగా ఏపీ కనిపించాలని సీఎం అన్నారు. రాజకీయ

మిగతా 2లో..

### దేశంలో జనగణనకు

# రంగం సిద్ధం



### వచ్చే నెలలోనే ప్రారంభించే అవకాశం


**న్యూఢిల్లీ, ఆగస్ట్21:** దేశంలో సుదీర్ఘ కాలంగా వాయిదా పడుతూ వస్తున్న జనాభా లెక్కల కార్యక్రమం ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి ప్రారంభం కానున్నట్లు సమాచారం. పదేళ్లకు ఒకసారి చేపట్టే ఈ కార్యక్రమాన్ని 2021లోనే నిర్వహించాల్సి ఉంది. అయితే.. అప్పుడు కొవిడ్ వ్యాప్తి దృష్ట్యా వాయిదా పడింది. అప్పటి నుంచి పలు కారణాలతో జన గణన వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా వచ్చే నెల నుంచి దీన్ని చేపట్టనున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సెప్టెంబర్‌లో ప్రారంభమైతే.. కొత్త సర్వే పూర్తి కావడానికి దాదాపు 18 నెలలు పట్టే అవకాశమున్నట్లు పేర్కొన్నాయి. ప్రధాని కార్యాలయం నుంచి తుది ఆమోదం రావాల్సి ఉందని వెల్లడించాయి. జన గణనను చేపట్టే కేంద్ర హోంశాఖ, కేంద్ర గణాంకాల శాఖలు కాల పరిమితిని నిర్ణయించాయని.. 2026 మార్చి నాటికి 15 సంవత్సరాల డేటాను విడుదల చేయాలని లక్ష్యంగా

మిగతా 2లో..

### వివేకా హత్య కేసులో

# కీలక మలుపు

### గజ్జల ఉదయ్ కుమార్‌కు షరతులతో బెయిల్



**హైదరాబాద్,ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కేసులో అరెస్ట్ అయిన గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డికి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఉదయ్ కుమార్ బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ క్రమంలో వివేకా హత్య కేసులో ఎ6 నిందితుడిగా ఉన్న ఉదయ్ కుమార్ రెడ్డికి హైకోర్టు ధర్మాసనం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ప్రతీవారం పులివెందుల పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేయాలిని ఆదేశించింది. సాక్షులను ప్రభావితం చేయకూడదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. గత విచారణలో నిందితుడు గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి.. సాక్షులను ప్రభావితం చేయడమే కాకుండా బెదిరింపులకు సైతం పాల్పడ్డాడని తెలంగాణ హైకోర్టుకు సీబీఐ స్పష్టం చేసింది. అదీకాక ఇదే హత్య కేసులో దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని సునీత తరుపు న్యాయవాది హైకోర్టుకు విన్నవించారు. ఇటువంటి పరిస్థితుల్లో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డికి బెయిల్ మంజూరు చేయవద్దని హైకోర్టను వైఎస్ సునీతతోపాటు సీబీఐ అభ్యర్థించింది. అలాగే ఉదయ్ కుమార్ పిటిషన్‌లో వైఎస్ సునీత రెడ్డి ఇంప్లీడ్ అయ్యారు. ఈ బెయిల్ పిటిషన్‌పై ఇరు వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇక ఈ కేసులో నిందితులు ం-6 ఉదయ్ కుమార్ రెడ్డికి, ం-7 భాస్కర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని కోర్టు దృష్టికి సీబీఐ తరుపు న్యాయవాది తీసుకు వెళ్లారు. ఇప్పటికే పిటిషనర్ మూడు సార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేస్తే.. న్యాయస్థానం మూడుసార్లు తిరస్కరించిందని సీబీఐ న్యాయవాది ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈరోజు విచారణలో ఉదయ్ కుమార్‌కు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కాగా.. వివేకా హత్య కేసులో వైఎస్ అవినాశ్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడు గజ్జల ఉదయ్‌కుమార్‌రెడ్డిని గత ఏడాది ఏప్రిల్‌లో సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. జగన్ సతీమణి వైఎస్ భారతి తండ్రి ఈసీ గంగిరెడ్డి ఆస్పత్రికి ఎదురుగా జగన్ క్యాంపు కార్యాలయం సమీపంలో నివాసం ఉంటున్న ఉదయ్‌కుమార్‌రెడ్డి ఇంటికి వచ్చిన సీబీఐ అధికారులు.. ఉదయ్‌ను కడప సెంట్రల్ జైలులోని అతిథిగృహానికి తీసుకెళ్లి.. ఆయన, తండ్రి న్యాయవాది సమక్షంలో అరెస్ట్ చేశారు. అనంతరం ప్రత్యేక వాహనంలో హైదరాబాద్‌కు తరలించారు. హత్యకు సంబంధించిన ఆధారాలను నాశనం చేయడంలో గజ్జల ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఉందని సీబీఐ పేర్కొంది.

### కశ్మీర్ ఎన్నికలపై

# బీజేపీ దృష్టి

### కిషన్‌రెడ్డి, రాంభాధవ్‌లకు ఎన్నికల బాధ్యతలు



7

### భర్త వీర్య సేకరణకు

# అనుమతి

### కేరళలో అరుదైన తీర్పునిచ్చిన కోర్టు




**తిరువనంతపురం, ఆగస్ట్21 :** భర్త వీర్యాన్ని భవిష్యత్తు అవసరాల కోసం భద్రపరుచుకోవచ్చని కేరళ హైకోర్టు ఓ కేసు విచారణ సందర్భంగా సంచలన తీర్పునిచ్చింది. చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న తన భర్త విషయంలో ఓ భార్య అభ్యర్థన మేరకు కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. కేరళలో కొన్ని రోజుల క్రితం భర్త తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. భర్త ఆరోగ్యంపట్ల కలత చెందిన భార్య.. సంతానానికి నోచుకోలేదని బాధపడేది. ఈ క్రమంలో భర్త ఆరోగ్యం మరింత క్షీణించసాగింది. భర్త ప్రస్తుతం ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తన భర్త నుంచి సంతానాన్ని

మిగతా 2లో..

### ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్‌కు

# ఉత్తమ ర్యాంక్

### సత్తాకు ఇది నిదర్శనమని అభినందించిన ప్రధాని మోదీ



7

మొదటి పేజీ తరువాయి..

ఆర్ఆర్ఆర్ భూసేకరణ
# వేగం పెంచండి

పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు..? ఏం పురోగతి సాధించారు..? దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం,ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరిం చాలన్నారు. సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి, ఆమన్‌గల్, షాద్‌నగర్,చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి. సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటుకానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి
సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

# జన్వాడ ఫామ్‌హౌజ్ కూల్చివేతపై స్టే ఇవ్వలేం

కూల్చివేతలపై హైడ్రా పరిధిని ప్రశ్నించిన హైకోర్టు సంస్థలతో సమన్వయం చేసుకొని హైడ్రా పనిచేస్తుందన్నారు. స్థానిక సంస్థల ద్వారా నోటీసులు ఇచ్చిన తర్వాతే అక్రమ కట్టడాలు కూల్చివేస్తున్నామని తెలిపారు. ఈ పిటిషన్‌కు విచారణర్హత లేదని, కొట్టివేయాలని కోరారు. 2014లో జన్వాడలో ఫాంహౌస్ ఏర్పాటు చేశారని, 2019లో ప్రదీప్ ఫామ్‌హౌజ్ కొనుగోలు చేసినట్టు పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు ఫాంహౌస్ ఎందుకు కూల్చాలనుకుంటున్నారు? ఇన్నేళ్లుగా అధికారులకు ఎఫ్‌టీఎల్ గుర్తుకు రాలేదా? అని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువుల ఎఫ్‌టీఎల్‌ను నోటిఫై చేస్తే ఆ వివరాలు ఇవ్వాలని సూచించింది. ప్రాథమికంగా నోటిఫై చేశామని.. తుది నివేదిక రూపొందించే పనిలో ఉన్నామని ఏఏజీ తెలిపారు. జన్వాడ ఫాంహౌస్ ఎఫ్‌టీఎల్‌కు సంబంధించిన వివరాలు కూడా సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.

రుణమాఫీ హామీ
# బూటకం

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం చెబుతున్నవి అర్థసత్యాలు, అసత్యాలన్నారు. రుణమాఫీపేరుతో రైతులకు కుచ్చు టోపీ అని మండిపడ్డారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగడుతూ..గురువారం అన్ని మండల కేంద్రాల్లో రైతుల ధర్నాలు ఉంటాయి. రేపటి ఆందోళనలు మొదటి అడుగు మాత్రమే. రైతులపై కేసులు ఉపసంహరించు కోవాలన్నారు. రుణమాఫీ చేయనందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు చేస్తామని కేటీఆర్ వెల్లడించారు. ఎప్పటిలోగా రుణమాఫీ పూర్తి చేస్తారో చెప్పాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రూ.2 లక్షలు రుణమాఫీ చేశామని మంత్రి తుమ్మల చెప్పారు. రుణమాఫీపై ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారని.. రుణమాఫీపై రైతులకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆగ్రహంతో రగిలిపోతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ జరగక రైతులు రోడ్డెక్కుతున్నరు.. ఏ పత్రిక, ఛానల్ చూసినా ఇవే వార్తలు కనిపిస్తున్నాయి. ఆందోళన చేస్తున్న రైతులపై ఏడేళ్లు, రెండేళ్లు శిక్షలు పడే కేసులు పెడుతూ మరోవైపు అందరికి రుణమాఫీ అయిందని సీఎం సంబరాలు చేసుకుంటున్నారని కేటీఆర్ విమర్శించారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేశామని సీఎం చెబుతున్నారు. రుణమాఫీపై మంత్రులు తలోమాట మాట్లాడుతున్నారు. సాంకేతిక కారణాలతో మాఫీ కాలేదని మంత్రులు చెబుతున్నారు. భట్టి చెప్పిన లెక్కలు వింటే రుణమాఫీ వట్టిదేనని తేలిపోయింది. మాఫీ ఎట్లా ఎగ్గొడదామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తుగడలు వేస్తుందని.. అసలు రుణమాఫీపై ప్రభుత్వానికి స్పష్టత ఉందా..లేదా.. అని కేటీఆర్ ప్రశ్నించారు. మాఫీ 30 శాతం, కాంగ్రెస్ మోసం 100 శాతమన్న ఆయన ఇది రైతు స్వరాజ్యం కాదు.. ఏడిపిస్తున్న రాజ్యమని ధ్వజమెత్తారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా బీఆర్ఎస్ ఉన్నంతకాలం రైతులకు అండగా ఉంటుందని, రైతులు స్థైర్యం కోల్పోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. చ్చి మోసగాళ్ల ప్రభుత్వం ఇదని.. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలున్నాయని చెప్పింది మీరా..కాదా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కేటీఆర్.. ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కేవలం రూ.7500 కోట్లతో సరిపెట్టాలని చూస్తున్నట్టుందన్నారు. లక్షల మంది రైతులను మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని ఏం చేయాలి..? సీఎం తడిగుడ్డతో రైతుల గొంతు కోసిండు. ప్రజల దృష్టి మళ్లించేందుకు సీఎం రేవంత్ బజారు భాష మాట్లాడుతున్నారు. కేసీఆర్‌ను తిడితే సంబరపడే కొన్ని మీడియా సంస్థలున్నాయి. మొత్తం రుణమాఫీ చేసే వరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని కేటీఆర్ హెచ్చరించారు.

రూ.2 లక్షల రుణమాఫీ
# అమలు చేశాం

బ్యాంకు ఖాతాల్లో తప్పులున్న వారికి మాత్రమే రుణమాఫీ ఆగిందన్నారు. వాటిని సరిదిద్ది రుణమాఫీ చేయాలని అధికారులను ఆశించామని చెప్పారు. రుణమాఫీ పొందలేని రైతులు.. వ్యవసాయాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు వేదికలు, మండల ఆఫీసుల్లో అధికారులను పెట్టి వివరాలు తీసుకుంటామని తెలిపారు. బుధవారం ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోని, పదేళ్ల పాటు రైతుల్ని మోసం చేసిన పార్టీ మొసలి కన్నీరు కారుస్తోంది. నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఇబ్బంది పెట్టిన పార్టీ కూడా మాట్లాడుతోంది. అసత్యాలు చెప్పి రైతుల్లో ఆందోళన పెంచాలని చూస్తున్నారు. రుణమాఫీపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు. బ్యాంకులు, అధికారులు ఏమైనా తప్పు చేస్తే.. వాటిని సరిదిద్దే ప్రక్రియ కొనసాగుతోంది. 41,78,892 మంది రైతులు రుణాలు తీసుకున్నారని బ్యాంకులు చెప్పాయి. వారి బకాయిలు రూ.31వేల కోట్లు ఉన్నాయి. చిన్న, సన్నకారు రైతులకు ఎక్కువగా రూ.2లక్షలలోపు రుణాలే ఉన్నాయి. రుణమాఫీ విషయంలో రైతులు ఆందోళన చెందకుండా వ్యవసాయ పనులు చూసుకోవాలి' అని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

దేశంలో జనగణనకు
# రంగం సిద్ధం

పెట్టుకున్నట్లు ఆ అధికారులు తెలిపారు. అయితే.. దీనిపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, గణాంకాల శాఖ నుంచి ఎటువంటి ధ్రువీకరణ రాలేదు. జనగణన, జాతీయ జనాభా నమోదు ప్రక్రియ కోసం ఈసారి బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ రూ.1,309.46 కోట్లను కేటాయించారు. మూడేళ్ల క్రితం నాటి కేటాయింపులతో పోలిస్తే ఈ మొత్తం తక్కువే. 2021-2022లో జన గణనకు రూ.3,768 కోట్లను ప్రతిపాదించినప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. ఇక జన గణన ఆలస్యంపై పలువురు నిపుణులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఇతర గణాంక సర్వేల నాణ్యతపై ఇది ప్రభావం చూపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం చాలా వాటికి 2011 జనాభా లెక్కలనే ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. ఇక గత ఏడాది ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన నివేదిక ప్రకారం.. జనాభా విషయంలో చైనాను భారత్ అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా అవతరించింది. 1950లో ఐరాస జనాభా సమాచారాన్ని వెల్లడించడం మొదలుపెట్టిన తర్వాత ప్రపంచ జనాభా జాబితాలో భారత్ తొలిసారిగా ప్రథమ స్థానంలో నిలిచింది.

భర్త వీర్య సేకరణకు
# అనుమతి

పొందేందుకు ఆయన వీర్య కణాలు భద్రపరచాలని ఆమె నిర్ణయించుకుంది. అయితే దానికి న్యాయస్థానం అనుమతి తప్పనిసరి అని తెలియడంతో కోర్టులో పిటిషన్ వేసింది. భార్య పిటిషన్‌పై విచారించిన న్యాయస్థానం బుధవారం తీర్పు వెలువరించింది. కేసు విచారణ సందర్భంగా భార్య మాట్లాడుతూ.. తన భర్త పరిస్థితి విషమించడంతో ప్రస్తుతం ఆయన స్పృహలో లేరని అందుకే రాతపూర్వక సమ్మతి తీసుకురాలేదని కోర్టుకి తెలిపింది. తనకు ఇప్పటివరకు సంతానం కలగలేదని.. భవిష్యత్తులోనైనా పొందేందుకు తన భర్త వీర్యాన్ని భద్రపరచడానికి అనుమతించాలని కోర్టును కోరింది. చావుబతుకుల మధ్య ఆయన కొట్టుమిట్టాడుతున్నాడని.. ఆలస్యం చేస్తే పరిస్థితి మరింత దిగజారి అతను మరణించే ప్రమాద
ముందని.. వెంటనే న్యాయం చేయాలని కోర్టు ఎదుట ఆవేదన వ్యక్తం చేసింది. ఆమె పిటిషన్‌పై విచారించిన జస్టిస్ వి.జి.అరుణ్‌తో కూడిన ధర్మాసనం సానుకూల తీర్పు వెలువరించింది. భర్త నుంచి వీర్యం సేకరించి, భద్రపరచడానికి వైద్యులకు అనుమతించింది. అయితే వీర్యం సేకరణ మినహా వేరే ఏదీ చేయవద్దని వైద్యులకు సూచించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది.

జన్వాడ ఫామ్ హౌస్
# లీజుకు తీసుకున్నా

తీసుకున్నానని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. కూల్చివేస్తారంటూ జరుగుతున్న ప్రచారంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం హైదరాబాద్‌లో స్పందించారు. తన పేరుతో ఫామ్ హౌస్ లేదని ఆయన స్పష్టం చేశారు. తన మిత్రుడికి చెందిన ఫామ్ హౌస్‌ను తాను లీజుకు తీసుకున్నానని తెలిపారు. గత కొన్ని నెలలుగా తాను అక్కడే నివసిస్తున్నట్లు చెప్పారు. జన్వాడలోని ఈ ఫామ్ హౌస్ నిబంధనల ప్రకారం లేకుంటే తానే దగ్గరుండి కూలగొట్టిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు. ఎఫ్ టీ ఎల్ పరిధిలో ఈ ఫామ్ హౌస్ నిర్మించి ఉంటే.. దానిని కూల్చివేస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని కుండ బద్దలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులు, సీనియర్ నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కెవిపి రామచంద్రరావు, మహేందర్ రెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ తదితరులకు ఫామ్ హౌస్‌లున్నాయన్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి ఫామ్ హౌస్ ఎక్కడ ఉందో కూడా తాను చూపిస్తానని ఈ సందర్భంగా కేటీఆర్ స్పష్టం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్
రెడ్డి ఫామ్ హౌస్.. ఎఫ్‌టీఎల్ పరిధిలో ఎలా ఉందని కేటీఆర్ సందేహం వ్యక్తం చేశారు. పొంగులేటి సోదరుడు ప్రస్తుతం అదే ఫామ్ హౌస్‌లో ఉంటున్నారని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.. తన ఫామ్ హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మించారా? అంటూ కేటీఆర్ అనుమానం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లోని కానీ, ఎఫ్‌టీఎల్‌లో కానీ తనకంటూ ఎలాంటి ఫామ్ హౌజ్ లేదు.. మీరు చెప్తున్న ఆ ఫామ్ హౌజ్ తన స్నేహితుడిది అని కేటీఆర్ స్పష్టం చేశారు. తన స్నేహితుడి ఫామ్ హౌజ్ ఎఫ్‌టీఎల్ లేదా బఫర్ జోన్‌లో ఉంటే నేనే దగ్గర్నుండి కూలగొట్టిస్తా. నో ప్రాబ్లం.. మంచి జరుగుతున్నప్పుడు అందరం ఆహ్వానించాల్సిందే. కానీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒక్కటే అడుగుతున్నాను. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో మంత్రులు, పెద్ద పెద్ద కాంగ్రెస్ నేతలు కట్టిన రాజభవనాల సంగతి ఏందీ..? నా స్నేహితుడి ఫామ్ హౌజ్‌ను మరి జూమ్‌లు పెట్టి తీస్తున్నారు.. అవి సోషల్ మీడియాలో కనబడుతున్నాయి. కానీ చెరువుల్లో కట్టుకున్న మంత్రుల ఫామ్ హౌజ్‌ల సంగతి ఏందీ..? చెరువుల్లో కట్టుకున్న బడా కాంగ్రెస్ నాయకుల ఫామ్ హజ్‌లు కూలగొట్టే దమ్ము హైడ్రాకు లేదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో కట్టుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కేవీపీ రామచంద్రరావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీ వీళ్ళందరి ఫామ్ హౌజ్‌ల దగ్గరికి వెళ్ళి కూలగొడదాం. వీరితో పాటు రేవంత్ రెడ్డిది కూడా ఫామ్ హౌస్ ఉంది. సీఎం ఫామ్ హౌజ్ గురించి శాటిలైట్ మ్యాప్‌లను కూడా మీడియాకు పంపిస్తాను చూసుకోండి. నా పేరు మీద ఫామ్ హౌజ్ం ఉన్నట్లు మీడియాలో ఏవేవో కథనాలు రాస్తున్నారు. కానీ స్పష్టంగా చెబుతున్నా.. నా పేరు మీద ఏ ప్రాపర్టీ లేదు. నేను లీజు మీద ఉన్నాను. ఒక వేళ తప్పు జరిగితే.. దగ్గరుండి కూల్చివేయించేందుకు సహకరిస్తాను. ఇక హైడ్రానో.. అమీబానో ఉంది కదా.. దాని తీసుకొని అక్కడ్నుంచి నేరుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నుంచి మొదలు పెడుదాం. వాళ్ల తమ్ముడు కూడా అక్కడే ఉన్నాడు. అన్నీ ఒక్కటే రోజు కూలగొడుదాం.. ప్రజలకు పారదర్శకంగా ఉందాం. ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకున్నా నాకు ఎలాంటి ఇబ్బంది, అభ్యంతరం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్లకు షాక్

ఇచ్చిన తీర్పునే సుప్రీంకోర్టు సమర్థించింది. ఓటుకు నోటు కేసులో వైకాపా నేత ఆళ్ల రామకృష్ణారెడ్డి దాఖలు చేసిన రెండు పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఓటుకు నోటు కేసులో చంద్రబాబుని నిందితుడిగా చేర్చాలని, ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరుతూ ఆళ్ల రామకృష్ణారెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ అరవింద్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ కేసులో ఇప్పటికే రెండు ఛార్జిషీట్లు దాఖలయ్యాయని, జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అంశాలు లేవని పేర్కొంటూ రెండు పిటిషన్లను తోసిపుచ్చింది. వాదనల సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి కోర్టులను వేదిక చేసుకోవద్దని పిటిషనర్‌ను హెచ్చరించింది. ఆధార రహిత అంశాలను తీసుకొచ్చి కోర్టుతో ఆటలాడుకోవద్దని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. పిటిషనర్‌కు రాజకీయాలతో ఉన్న అనుబంధంపై ఆరా తీసింది. పిటిషనర్ 2014 నుంచి ఇటీవల ఎన్నికల వరకు ఎమ్మెల్యేగా ఉన్నారని చంద్రబాబు తరఫు న్యాయవాదులు తెలిపారు. ప్రస్తుతం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ ప్రతిపక్షంలో ఉందని, పిటిషన్ దాఖలు చేసిన సమయంలో కూడా ప్రతిపక్షంలోనే ఉందని సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా వివరించారు. కావాలంటే మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని ధర్మాసనం సూచించింది. ఓటుకు నోటు వ్యవహారంపై సుప్రీంకోర్టులో వేరే కేసులు కూడా ఉన్నాయని రామకృష్ణారెడ్డి తరఫు న్యాయవాది జాబితా ఇచ్చారు. ఆ కేసులకు, ఇప్పుడు వాదనలు జరుగుతున్న కేసులకు సంబంధం లేదని లూథ్రా తెలిపారు. కేసుల జాబితా చూశాక.. పిటిషనర్‌పై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి అంశాలు కనిపించడం లేదని స్పష్టం చేసింది. ఈ పిటిషన్లపై ఇప్పటికే సుప్రీంకోర్టు ఎన్నోసార్లు విచారణ జరిపి వాయిదా వేస్తూ వచ్చింది. తాజాగా వాటిని కొట్టేస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు భారీ ఊరట లభించింది.

# విస్ఫోటనం.. విషాదం

అనుమానం వ్యక్తం చేయడంతో రెస్క్యూ ఆపరేషన్‌ను మొదలు పెట్టారు. మధ్యాహ్నం భోజన సమయంలో ప్రమాదం జరగడంతో పెనుప్రమాదం తప్పినట్లు తెలుస్తోంది. కాగా, ప్రమాదంపై సమాచారం అందుకున్న అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులకు తక్షణమే చికిత్స అందించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదం కారణంగా చుట్టుపక్కల గ్రామాల్లో చుట్టూ పొగలు అల్లుకున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. వెంటనే ఘటన స్థలానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్, ఎస్పీ వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయంలో రియాక్టర్ పేలి ప్రమాదం జరగడంతో పెనుముప్పు తప్పింది. లేదంటే ఇతర సమయాల్లో ఎక్కువ మంది కార్మికులు అక్కడే ఉండేవారని అంటున్నారు. ఎసెన్సియా కెమికల్ ఫ్యాక్టరీ ప్రమాదంపై హోం మంత్రి వంగలపూడి అనిత కూడా స్పందించారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి.. ఫార్మా ప్రమాదంపై ఆరా తీశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని హోం మంత్రి అధికారులను ఆదేశించారు. రియాక్టర్ పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తజిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడిన ముఖ్యమంత్రి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం ఇచ్చారు.

# ఎమ్మెల్సీగా బొత్స ప్రమాణం

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మండలి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. మా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకం పెట్టి నాకు ఈ అవకాశం ఇచ్చారు. శాసనసభ, శాసన మండలి లో ప్రజల కోసం నిలబడతాం. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చెయ్యాలి. మేము ప్రజల గొంతుకగా సభలో వ్యవహరిస్తాం. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించినప్పుడు ఢిల్లీ వెళ్లి నిరసన తెలిపాం. రాష్ట్రంలో జరుగుతున్న దమనకాండను దేశానికి చాటి చెప్పాం తప్పు చేస్తే ఎవరికైనా శిక్ష పడాలి. కేసులు పెడుతున్నారు..పెట్టుకొనివ్వండి. ప్రభుత్వం లో వాళ్లే ఉన్నారు కదా. విచారణలు ఏం చేస్తారో వాళ్ళ ఇష్టం అని అన్నారు. శాసనసభ ప్రారంభమై ఎన్నాళ్లు అయ్యిందని.. ఇప్పటికి ఒక సభే అయ్యింద కదా అని అన్నారు. ఇంతలోనే ఎమ్మెల్యేలు రావడం లేదు అంటే ఎలా అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నో వాగ్ధానాలు చేసిందని.. వాటిని నెరవేర్చలనేది తమ అభిప్రాయమన్నారు. ఎవరి మీదో బురదజల్లాలనేది తమ అభిమతం కాదన్నారు. 75 రోజులు అయ్యింది వారు వచ్చి... వారికి టైము ఇవ్వాలిగా అని అన్నారు. విశాఖ రాజధాని అనేది వైసీపీ పార్టీ విధానమని.. ఈ క్షణం వరకూ దాన్ని కొనసాగిస్తామా? లేదా? అనేది పార్టీ చెబుతుందన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు 11మందిలో 7 గురు ప్రత్యేక గ్రూప్‌గా ఏర్పడుతారు అన్న ప్రశ్నకు బొత్స సమాధానం దాటవేశారు. ఆ స్పెక్యులేషన్‌కు తాను సమాధానం చెప్పలేను.. నాకు జోతిష్యం రాదని పేర్కొన్నారు. రెండు నెలల్లో కూటమి ప్రభుత్వం గురించి ఓ అభిప్రాయానికి ఎలా రాగలమని అన్నారు. పరిస్థితులు తెలిసే వాగ్దానం చేశారు కనుక నెరవేర్చాలి అనుకుంటున్నానన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీలు మారడం మన ఒక్క రాష్ట్రంలోనే ఉందా అని అన్నారు. ఢిల్లీకి రాష్ట్రంలోని శాంతిభద్రతలు దౌర్జన్యాలు దమనకాండలపై వెళ్లామని చెప్పుకొచ్చారు. 'కేసులు అధికారులపైనా, నాపైన పెడతారా అనేది నేను మాట్లాడను. తప్పు చేసిన వారికి శిక్షపడాల్సిందే. విద్యాశాఖలో చిక్కిలు, ట్యాబ్‌లు, సింగిల్ ఆర్డర్ జీవోల విషయంలో ఎంక్వైరీ వద్దంటే మానేస్తారా? చేయమంటే చేస్తారా? ఏదైనా చేసుకుంటే చేసుకోండి. తప్పుంటే శిక్షించండని అన్నారు. 'నాపై ఎంక్వైరీ వేస్తామంటే ఏమంటారు అని అడిగిన ప్రశ్నకు నేను వద్దంటాను... మానేస్తారా' అంటూ ఎదురు ప్రశ్న వేశారు బొత్స. పరిస్థితిలు ఎప్పుడు ఒకేలా ఉండవు అంటూ బొత్స వేదాంతం చెప్పుకొచ్చారు. అంతకు ముందు.. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని బొత్స మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికైన బొత్సను జగన్ అభినందించారు. జగన్ ని కలిసిన వారిలో మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు పలువురు ఉన్నారు. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్స ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. కూటమి కుట్రలు చేసి అభ్యర్థిని నిలబెడదామని భావించినప్పటికీ.. వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్ధతు ఉండడం.. ఆ పార్టీ అధినేత జగన్ దిశానిర్దేశరతో ఆ పార్టీ నేతలంతా ఏకతాటిపై నిలబడి బొత్సను గెలిపించుకున్నారు. మూడేళ్లపాటు బొత్స ఎమ్మెల్సీగా కొనసాగనున్నారు. ఎమ్మెల్సీ బొత్సను అభినందించిన వైఎస్ జగన్ ఆయనను మండలిలో విపక్ష నేతగా నియమించారు.

శాంతి భద్రతల
# విషయంలో రాజీలేదు



ముసుగులో ఎవరైనా అరాచకాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని సీఎం అన్నారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో, నేరాల విచారణ, నేరస్తులకు శిక్షల విషయంలో అధికారులు ఫలితాలు కనిపించేలా పనిచేయాలని సూచించారు. హోం శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారాకా తిరుమల రావుతో పాటు పోలీసు శాఖలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో 46 శాతం పెరిగిన నేరాలుసచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో గత పదేళ్లలో పోలీసు శాఖలో నెలకొన్న పరిస్థితులపై అధికారులు వివరించారు. 2014-19 పోల్చితే 2019-24లో క్రైం రేట్ 46 శాతం పెరిగిందని అధికారులు వివరించారు. 2014-19 తో పోల్చుకుంటే 2019-23 మధ్యకాలంలో మహిళలపై నేరాలు 35.91 శాతం, మహిళల అదృశ్యం కేసులు 84.83 శాతం, సైబర్ నేరాలు 134.43 శాతం పెరిగాయని తెలిపారు. అలాగే గంజాయి, డ్రగ్స్ కేసులు 107.89 శాతం, చిన్న పిల్లలపై నేరాలు 151.88 శాతం పెరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వ తీరుతో పోలీసు శాఖ ఎలా నిర్వీర్యమైందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలీసు శాఖలో ఆయా విభాగాలకు ఇవ్వాల్సిన చిన్న చిన్న ఆర్థిక మొత్తాలను కూడా చెల్లించకపోవడం వల్ల పోలీసులు, పోలీసు శాఖ ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పరికరాల ఏఎంసీకి దిక్కులేదు....కాలం చెల్లిన వాహనాలుపోలీసు శాఖ వద్ద 143 డ్రోన్లు ఉంటే అందులో 88 పనిచేస్తున్నాయని తెలిపారు. బాడీ వోర్న్ కెమేరాలు 1250 ఉంటే 444 మాత్రమే పనిచేస్తున్నాయని వివరించారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలో 1180 కెమేరాలకు గాను కేవలం 317 మాత్రమే పనిచేస్తున్నాయని, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న 14,712 సీసీ కెమేరాల్లో 2371 కెమేరాలు పనిచేయడం లేదని వివరించారు. ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం కూడా పనిచేయడం లేదని తెలిపారు. వీటన్నింటినీ తిరిగి వాడుకలోకి తెచ్చేందుకు అవసరమైన రూ. 30 కోట్లు నిధులు కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. యాన్యువల్ మెయింటనెన్స్ ఛార్జీలు చెల్లించకపోవడం వల్ల చాలా సేవలు అందుబాటులో లేకాండా పోయాయని....వీటి వల్ల నేర విచారణలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. పోలీసు విభాగంలో 2014-19 మధ్య 5215 వాహనాల కొనుగోలుకు రూ.221.8 కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.67.3 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. కాలం చెల్లిన వాహనాలతో పోలీసు శాఖ ఇబ్బంది పడుతోందని...ప్రస్తుతం 2812 వాహనాల కోసం రూ.281 కోట్లు బడ్జెట్ అవసరమని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.నిధులు విడుదలకు సీఎం అంగీకారంఅనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలీసు శాఖను మళ్లీ గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయా వ్యవస్థల్లో పరికరాల నిర్వహణ ఖర్చులకు ఎప్పటి నుంచో పెండింగులో ఉన్న రూ.10 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సీసీ కెమేరాల ఏర్పాటులో పెండింగులో ఉన్న రూ.11 కోట్ల బిల్లులు కూడా మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పోలీస్ శాఖను ఆధునికీకరించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వాటాగా రూ.61 కోట్లు విడుదల చేయడానికి కూడా సీఎం ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వం పోలీసులను కక్ష సాధింపులకు, ప్రజల, రాజకీయ పార్టీల అణిచివేతకు ఉపయోగించుకుంది కానీ.....పోలీసు శాఖ సామర్థ్యం మాత్రం పెంచేలేదని అన్నారు. నేర పరిశోధనలో కీలకమైన ఫింగర్ ప్రింట్ వంటి విభాగాలకు, పరికరాలకు కనీసం రూ.10 కోట్లు యాన్యువల్ మెయింటనెన్స్ చార్జెస్ చెల్లించకపోవడంపై ముఖ్యమంత్రి విస్మయం వ్యక్తం చేశారు. పోలీసు శాఖను మళ్లీ గాడిన పెడతామని.....రాష్ట్ర స్థాయి అధికారుల నుంచి కింద పనిచేసే ఎస్ఐ వరకు మార్పు కనిపించాలని సీఎం స్పష్టం చేశారు. మహిళలపై హింస విషయంలో చాలా కఠినంగా ఉండాలి. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అనేది నేరస్తులకు అర్థం కావాలి అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో గంజాయి సాగు, సరఫరా, వాడకం విపరీతంగా పెరిగిందని.. డ్రోన్స్ ను వినియోగించి గంజాయి పంట ఎక్కడ ఉందో గుర్తించి నాశనం చేయాలని అన్నారు.

## శ్రీరాంసాగర్‌కు భారీగా వరదనీరు

**నిజామాబాద్, ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో రాష్ట్రంలోని ప్రాజెక్ట్ జలకళను సంతరించుకుంటున్నాయి. తాజాగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి వరద కొనసాగుతున్నది. ప్రాజెక్ట్‌లోకి 10,591 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. కాకతీయ కాలువ ద్వారా 2,465 క్యూసెక్కుల నీటిని కిందకు విడుద చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం1082 అడుగులు ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సమర్థ్యం 80.5 టీఎంసీలు. ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 50.70 టీఎంసీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## పర్యాటక కేంద్రంగా నేలకొండపల్లి

### భక్తరామదాసు ధ్యానమందిరం ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం, ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** నేలకొండపల్లిని ప్రముఖ పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలకు భక్తరామదాసు గురించి తెలియజేయాలన్నదే ఇక్కడి వారి లక్ష్యమన్నారు. జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలోని భక్త రామదాస ధ్యాన మందిర ఆడిటోరియాన్ని శ్రీనివాస్ రెడ్డి బుధవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. భక్తరామదాసు ఇక్కడే జన్మించారని..ఆయన జన్మస్థలాన్ని యావత్ ప్రపంచానికి తెలియజేయాలని అన్నారు. ఆడిటోరియం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మూడు కోట్ల రూపాయలతో ఆడిటోరియం నిర్మాణం చేసినట్లు చెప్పారు. ఇక్కడ ప్రశాంతత కనిపిస్తుందని.. బౌద్ధ స్థూపాన్ని పరిశీలించామన్నారు. ప్రపంచంలో మూడో అత్యంత పెద్ద బౌద్ధ స్తూపం నేలకొండపల్లిలో ఉందని తెలిపారు. ధ్యాన మందిరం ఎలా అభివృద్ధి చేయాలో నిపుణులతో చర్చిస్తామన్నారు. భక్తరామదాసు ప్రజల శ్రేయస్సు కోసం పని చేశారన్నారు. మార్పు రావాలని తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామన్నారు. శ్రీరామచంద్రునికి ఆలయం కట్టేందుకు భక్తరామదాసు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఇందిరమ్మ రాజ్యం పేదోళ్ల రాజ్యమని అన్నారు. భక్తరామదాసు ఈ ప్రభుత్వానికి ఆదర్శమని చెప్పుకొచ్చారు. ప్రజలకు చెప్పిన ప్రతి మాటను నెరవేరుస్తామని అభివృద్ధి సంక్షేమం రెండూ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## కశ్మీర్ ఎన్నికలపై బీజేపీ దృష్టి

### కిషన్‌రెడ్డి, రాంబాధవ్‌లకు ఎన్నికల బాధ్యతలు

**న్యూఢిల్లీ, ఆగస్ట్21:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాం మాధవ్‌ను బీజేపీ అధిష్ఠానం జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జీలుగా నియమించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూ కశ్మీర్‌లో మూడు దశలు అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 18న తొలిదశ, 25న రెండోదశ, అక్టోబర్ ఒకటిన మూడో దశ ఎన్నికలు జరుగనుండగా.. అక్టోబర్ 4న ఫలితాలు వెల్లడవనున్నాయి. ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ప్రకటన విడుదల చేశారు. జమ్మూ కశ్మీర్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలను ఎన్నికల ఇన్‌చార్జీలుగా నియమించారని.. నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని పేర్కొన్నారు. మాధవ్ 2014–20 కాలంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. జమ్మూ కశ్మీర్, అసోం, ఇతర ఈశాన్య రాష్ట్రాల రాజకీయ వ్యవహారాలను నిర్వహించే బాధ్యత ఆయనది. సెప్టెంబర్ 26, 2020న పునర్వ్యవస్థీకరణలో భాగంగా బీజేపీ ఆయనను ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తప్పించింది.

## ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత్‌దాస్‌కు ఉత్తమ ర్యాంక్

### సత్తాకు ఇది నిదర్శనమని...అభినందించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్ట్21 :** ప్రపంచంలో అత్యుత్తమ కేంద్ర బ్యాంకర్‌గా వరుసగా రెండోసారీ ఎంపికైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఇది ఆయనలోని నాయకత్వానికి లభించిన గుర్తింపుగా కొనియాడారు. ఈ ఘనత సాధించిన ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్‌కు అభినందనలు. అది కూడా రెండోసారి. ఆర్‌బీఐలో ఆయన నాయకత్వానికి; ఆర్థిక వృద్ధి, స్థిరత్వాన్ని నిర్ధరించే దిశగా ఆయన చేసిన కృషికి ఇది గుర్తింపు అని మోదీ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్స్ మ్యాగ్‌జైన్ ఇచ్చిన ర్యాంకుల్లో శక్తికాంత దాస్‌కు అగ్రస్థానం దక్కింది. గ్లోబల్ ఫ÷నాన్స్ సెంట్రల్ బ్యాంకర్ రిపోర్ట్ కార్డ్స్ 2024లో శక్తికాంత దాస్‌కు 'ఏ' రేటింగ్ లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆర్‌బీఐ వెల్లడించింది. ఏ రేటింగ్‌ను ప్రపంచంలో ముగ్గురు కేంద్ర బ్యాంక్ గవర్నర్‌లకు ఇవ్వగా.. అందులో దాస్ అగ్రస్థానం పొందారు. ద్రవ్యోల్బణం, ఆర్థికాభివృద్ధి లక్ష్యాలు, ఆర్థిక స్థిరత్వం, వడ్డీ రేట్ల నిర్వహణ ఆధారంగా కేంద్ర బ్యాంకుల గవర్నర్లకు ఏ నుంచి ఎఫ్ వరకు గ్రేడ్‌లను కేటాయించారు. అద్భుత పనితీరుకు ఏ, అధ్వాన పనితీరుకు ఎఫ్ రేటింగ్ ఇచ్చారు. ఏ? రేటింగ్ పొందిన కేంద్ర బ్యాంకర్లలో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టియన్ కెటెల్ థామసన్, స్విట్జర్లాండ్ గవర్నర్ థామస్ జే జోర్డాన్ ఉన్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు ప్రారంభం

### లాంఛనంగా ప్రారంభించిన కిషన్ రెడ్డి

### హామీలకు సీఎం రేవంత్ తూట్లు పొడిచారని విమర్శ



**హైదరాబాద్, ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** బీజేపీ సభ్యత్వ నమోదు ఉత్సవ్ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రారంభం అయ్యింది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్ క్లాసిక్ గా÷-డ్గ÷న్స్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీమతి విజయ రహత్కర్ హాజరవగా.. అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఒక్క గ్రామంలో కూడా పూర్తి రుణమాఫీ కాలేదని కిషన్ రెడ్డి ÷ర్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై సైతం కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పద్ధతిలోనే ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలకు సీఎం రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తున్నారన్నారు. రైతు రుణమాఫీని రేవంత్ రెడ్డి గందరగోళంగా మార్చారని కిషన్ రెడ్డి ÷ర్ అయ్యారు. దేవుళ్ళపై ఒట్లు వేసిన సీరేవంత్ రెడ్డి మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో 50 శాతం రుణమాఫీ కూడా పూర్తి కాలేదని కిషన్ రెడ్డి తెలిపారు. రుణమాఫీపై పూర్తి వివరాలను ప్రజలు ముందు ప్రభుత్వం ఉంచాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం అవుతున్నామన్నారు. బీజేపీ.. వ్యక్తులు, కుటుంబాల కోసం నడిచే పార్టీ కాదని.. పండుగ వాతావరణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావటమే బీజేపీ లక్ష్యమన్నారు. బీజేపీ అధికారికంలోకి రావాలని ప్రజలే కోరుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ ముక్తి దివస్ ను ఘనంగా నిర్వహిస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో సభ్యత నమోదులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కుటుంబాల కోసం అవినీతికి పాల్పడుతున్న పార్టీలను తరిమికొడతామన్నారు. చైనా కమ్యూనిస్టు పార్టీని మించిన ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

# నీది కాకుంటే యాగీ ఎందుకు?

### జన్వాడ ఫావమ్ హౌజ్ కూల్చివేతలపై కేటీఆర్‌కు సూటిప్రశ్న

### పేదల ఇళ్లను కాదు.. దొరబాబుల ఇళ్లను హైడ్రా కూల్చాలి

### పార్టీలోకి ఎవరు వచ్చినా చేర్చుకుంటామన్న బండి సంజయ్



హైదరాబాద్,ఆగస్ట్21(ఆర్ఎన్ఎ): జన్వాడ ఫామ్ హౌస్ కేటీఆర్‌ది కాకుంటే గతంలో రేవంత్ రెడ్డిపై ఎందుకు కేసు నమోదు చేశారో చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఫామ్ హౌస్ సొంతం.. ఇప్పుడు లీజు తీసుకున్నారా అని కెటిఆర్‌ను నిలదీశారు. అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్‌ల కూల్చివేతను సమర్థించారు. గజాల్లో కట్టిన ఇళ్లను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారని తెలిపారు. భారీ భవన యజమానులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రా కలెక్షన్ల కోసమేనని బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ విమర్శలు చేశారు. ఆయన ఒక్కడే అమాయకుడు అనేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల కోసం డబ్బులు పంపాలని సీఎం రేవంత్ రెడ్డికి హైకమాండ్ టా÷-గ్గ÷ట్ విధించిందని సంచలన ఆరోపణలు చేశారు. ఆ క్రమంలో హైడ్రా ఆవిర్భవించిందని గుర్తుచేశారు. భారతీయ జనతా పార్టీలో చేరికలకు సంబంధించి కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి, ఎవరొచ్చినా సరే స్వాగతిస్తామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు, మిగతా నేతలు ఎవరొచ్చినా సరేనని అన్నారు. హరీశ్ రావు పార్టీ మార్పు గురించి గత కొంతకాలంగా చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి పేరును బండి సంజయ్ ప్రస్తావించడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ పార్టీ ఎందుకు దూరంగా ఉందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ పార్టీకి లాభం చేసేందుకు కాదా అని అడిగారు. లిక్కర్ కేసులో అరెస్టైన కవిత బెయిల్ కోసం అభిషేక్ మను సింఘ్వీ తీవ్రంగా కృషి చేశారని.. అందుకోసం ఆయనను రాజ్యసభకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పంపిస్తున్నాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ.. కేసీఆర్ చెప్పినట్టే నడుస్తోందని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. మరికొన్ని రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అవడం ఖాయం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం ఉందని, అందుకోసమే విగ్రహాల గొడవ తెరపైకి తీసుకొచ్చారని కేంద్రమంత్రి బండి సంజయ్ గుర్తుచేశారు. ఆరు గ్యారంటీల అమలు గురించి ఎక్కడ ప్రశ్నిస్తామోనని ముందుగా విగ్రహాల అంశాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు.

# రేవంత్ పాప పరిహారం కోసం ప్రార్థిస్తా

### రుణమాఫీ పేరుతో దేవుళ్లపై ఒట్టేసుకున్న సీఎం

### యాదాద్రిలో ప్రత్యేక పూజలు చేయిస్తానన్న హరీష్ రావు



**హైదరాబాద్, ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి చేసిన పాపం ప్రజలకు శాపం కాకుండా చూసి రక్షించాలని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహాస్వామిని ప్రార్థిస్తామని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాప పరిహారం కోసం, తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసం గురువారం యాదాద్రి దేవాలయం దర్శించుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నాయకులతో కలిసి పూజలు చేయబోతు న్నామని ఆయన చెప్పారు. ఈ పాపాత్ముడైన ముఖ్యమంత్రిని క్షమించు, తెలంగాణ ప్రజలపై దయ ఉంచు అని యాదగిరి నరసింహాస్వామిని వేడుకుంటామమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఆగస్టు15 లోగా రైతులందరికి రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి లక్ష్మీ నర్సింహాస్వామి మీద ఒట్టు పెట్టి మాట తప్పారు. రూ. 49 వేల కోట్ల వ్యవసాయ రుణాలు ఉన్నాయని డిసెంబర్ నెలలో చెప్పారు. కడుపు కట్టుకుంటే చాలు ఒక్క ఏడాదిలో రూ. 40 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని జనవరిలో అన్నారు. కేబినెట్‌లో నిర్ణయించిన రూ. 31 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టారు. మొన్నటి బ్జడెట్ కేటాయింపుల్లో రూ. 26 వేల కోట్లకు కుదించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఆగస్టు15 నాడు రుణమాఫీ పూర్తయిందని చెప్పి రూ. 17 వేల కోట్లన్నారు. రుణమాఫీ చేశామని ముఖ్యమంత్రి చెబుతుంటే మరోవైపు మంత్రులు కాలేదు అంటున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రుణమాఫీ పూర్తిగా జరగలేదని, మిగిలిన రూ. 12 వేల కోట్లు కూడా విడుదల చేస్తామని ప్రకటించారు. మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 17 లక్షల మందికి ఇంకా రుణమాఫీ కాలేదని అంటున్నారు. ఇందులో ఎవరి మాట నిజమో తెలియక, రుణమాఫీ కాక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకులు, కలెక్టరేట్ల చూట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నారు. కోతల ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు, దేవుళ్ల మీద ఒట్లు వేసి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసేందుకు రేపు ఆలేరులో నిర్వహించే ధర్నాలో పాల్గొంటాను. రైతలందరి తరుపునా ఈ ప్రభుత్వాన్ని నిగ్గదీసి అడుగుతామని హరీశ్‌రావు తేల్చిచెప్పారు.

## బీజేపీ సిద్ధాంత బలంతో వెళ్తోంది

### సభ్యత్వ నమోదులో అధ్యక్షురాలు పురంధేశ్వరి

**విజయవాడ, ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** విజయవాడ నగరంలో బీజేపీ సభత్వ నమోదు కార్యక్రమం బుధవారం ఉదయం ప్రారంభమైంది. సభ్యత్వ నమోదుపై అవగాహన సమావేశాన్ని ఏపీ బీజేపీ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ అధ్యోఉరాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదు కార్యక్రమం అనేది మన బాధ్యత అని.. లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి బాధ్యత అందరి మీద ఉందన్నారు. పాశ్చాత్య ఆలోచన ధోరణికి స్వస్తి పలికేందుకు బీజేపీ ఆవిర్భావం అయ్యిందన్నారు. బీజేపీ ఆవిర్భావం నుంచి ఒక సిద్ధాంతంతో, కార్యకర్త బలంతో ముందుకు వెళ్తోందని చెప్పారు. 1984 లో పార్లమెంట్ సభల్లో ఇద్దరితో మొదలైన ప్రయాణం ప్రస్తుతం దేశ అభివృద్ధి కొరకు బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భారతీయ సంస్కృతి విధి విధానాలతో బీజేపీ పని చేస్తుందన్నారు. మోదీ నాయకత్వంలో సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సిద్ధాంతంతో ముందుకు వెళ్తోందన్నారు. ఈ సిద్ధాంతం అనేది మన లక్ష్యాన్ని చేరుకునే విధంగా ఉంటుందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో గెలవలేక పోయినా ఆయా రాష్ట్రాల అభివృద్ధి కొరకు బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. కరోనా ఉన్న సమయంలో బీజేపీ కార్యకర్తలు ప్రజలకు దగ్గరగా ఉండి సేవని అందించారని గుర్తుచేశారు. కార్యకర్తలే బీజేపీకి బలమన్నారు. రాష్ట్రంలో 37 లక్షల వరకు సభ్యత్వం ఉన్నారన్నారు. మోదీ ఆధ్వర్యంలో భారతదేశం అతి పెద్ద ఐదోవ ఆర్థిక శక్తిగా ఎదిగిందని వెల్లడించారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అమలు చేయగలుగుతున్నామన్నారు. మూడో ఆర్థిక శక్తిగా ఉంటే ఇంకా ఎక్కువుగా పేదల కోసం పని చేస్తామని ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి పేర్కొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో పాటు ఉత్తర్ ప్రదేశ్ మాజీ మంత్రి ప్రయాగ్ రాజ్, ఎమ్మెల్యే సిద్దార్ధ నాథ్ సింగ్, రాష్ట్ర బిజెపి సభ్యత్వ ఇంచార్జి అరవింద్ మీనన్ , మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, సోము వీర్రాజు, బీజేపీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. సభ్యత్వ నమోదుపై క్యాడర్‌కు బీజేపీ కేంద్ర, రాష్ట్ర ముఖ్య నాయకులు దిశా నిర్దేశర చేశారు. మూడు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ చేస్తోంది. ఏపీలో బీజేపీ ఎమ్మెల్యేల గెలుపుతో సభత్వ నమోదుపై బీజేపీ అగ్రనాయకత్వం ప్రత్యేక దృష్టిసారించింది. ఈ ఐదు సంవత్సరాలలో ఏపీలో పార్టీ బలోపేతం చేసే దిశగా ప్రయత్నాలు చేపట్టింది.

## శ్రీశైలంలో కుండపోత వర్షం

### భారీ వర్షంతో దేవాలయ పరిసరాలు జలమయం

### తీవ్ర ఇబ్బదులు పడ్డ స్థానికులు..భక్తులు

**నంద్యాల, ఆగస్ట్21 (క్విక్ టుడే న్యూస్):** శ్రీశైలంలో ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షం దంచికొట్టింది. రాత్రి నుంచి ఉదయం వరకు ఎడతెరుపు లేకుండా భారీ వర్షం కురిసింది. వర్షం ధాటికి శ్రీశైలంలోని కొత్తపేటలో ఉన్న ఇళ్లలోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో స్థానికులు రాత్రంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నంది సర్కిల్‌లోని షాపింగ్ కాంప్లెక్స్‌లోకి కూడా భారీగా వర్షపునీరు చేరింది. ఊహించని రీతిలో భారీ వర్షం పడడంతో స్థానికులే కాకుండా భక్తులు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వీరంతా బయటకు రాలేక వసతిగృహాలకే పరిమితమయ్యారు. శ్రీశైలంలోని ప్రధాన రహదారులు వర్షపు వరద పొంగిపొర్లుతోంది. మహా శివుడు కొలువైన క్షేత్రం.. కనీవినీ ఎరుగని స్థాయిలో.. శ్రీశైలం చరిత్రలోనే కుండపోత వర్షం పడింది. శ్రీశైలం పుణ్యక్షేత్రం రోడ్లు అన్నీ నదుల్లా మారాయి.. నీళ్ల ప్రవాహానికి బండ్లు కొట్టుకుపోయాయి.. నీటి ఉధృతికి శ్రీశైలం వాసులు, భక్తులు భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లల్లోకి నీళ్లు వచ్చాయి.. దుకాణాలు మునిగిపోయాయి.. బ్యాంకులు తడిసిపోయాయి..

# శవాల అమ్మకం

### కోల్‌కతా హత్యాచార కేసులో విస్తుపోయే వాస్తవాలు

### వెలుగులోకి వస్తున్న కాలేజీ మాజీ చీఫ్ అక్రమాలు

### అన్‌క్లెయిమ్‌డ్ శవాల అమ్మకం జరిగినట్లు గుర్తింపు

### వైద్య కళాశాల మాజీ చీఫ్ సందీప్ ఘోష్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు





**కోల్‌కతా, ఆగస్ట్21 :** కోల్‌కతాలో ఆర్‌జీ కార్ మెడికల్ కళాశాల ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటన సంచలనంగా మారింది. ఈ ఘటన నేపథ్యంలో వైద్య కళాశాల మాజీ చీఫ్ సందీప్ ఘోష్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. హత్యాచార ఘటన నేపథ్యంలో ఆయన ప్రిన్సిపల్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వైద్యురాలి ఘటనలో ప్రస్తుతం విచారణ ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆయనపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆసుపత్రికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాల్లో అక్రమాలకు పాల్పడటమే కాకుండా.. బయోమెడికల్ వ్యర్థాలు, వైద్య సమగ్రిని కూడా ఇతర దేశాలకు రవాణా చేసి సొమ్ము చేసుకున్నట్లు ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ మాజీ డిప్యూటీ సూపరింటెండెంట్ అక్తర్ అలీ తాజాగా ఆరోపించారు. సందీప్ ఘోష్ క్లెయిమ్ చేయని మృతదేహాలను విక్రయించడం సహా అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. అక్తర్ అలీ గతేడాది వరకూ ఆర్‌జీ కార్ కళాశాలలోనే పనిచేసి ప్రస్తుతం ముర్షిదాబాద్ డిప్యూటీ మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్నారు. అయితే, సందీప్ ఆగడాలపై ఉన్నతాధికారులకు గతంలోనే ఫిర్యాదు చేసినట్లు ఆయన తాజాగా వెల్లడించారు. ఆసుపత్రిలో వినియోగించిన సిరంజ్‌లు, సెలైన్ బాటిల్స్, రబ్బర్ గ్లౌజులు వంటి బయోమెడికల్ వ్యర్థాలు ప్రతీ రెండ్రోజులకు 500 కిలోల వరకూ పోగెయ్యేవని తెలిపారు. వాటిని ఇద్దరు బంగ్లాదేశీవాసుల సాయంతో బంగ్లాదేశ్‌కు రవాణా చేసి రీసైక్లింగ్ చేయించేవాడని పేర్కొన్నారు. సందీప్ చట్టవిరుద్ధ కార్యకలాపాల గురించి రాష్ట్ర విజిలెన్స్, ఏసీబీ, హెల్త్ డిపార్ట్‌మెంట్స్‌కు తాను గతంలోనే ఫిర్యాదు చేసినట్లు అక్తర్ అలీ తెలిపారు. దీంతో మాజీ ప్రిన్సిపల్‌పై విచారణకు కమిటీని ఏర్పాటు చేశారని, అందులో తాను కూడా సభ్యుడినని చెప్పారు. ఈ విచారణలో సందీప్ దోషిగా తేలినప్పటికీ అతనిపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. సందీప్ ఘోష్‌పై రాష్ట్ర ఆరోగ్యశాఖకు విచారణ నివేదికను సమర్పించినట్లు చెప్పారు. అయితే, అదే రోజు తనపై బదిలీ వేటు వేశారని అలీ పేర్కొన్నారు. 'నేను సందీప్‌పై విచారణ నివేదిక సమర్పించాను. ఇక అదే రోజు నన్ను ఆర్‌జీ కార్ ఆసుపత్రి నుంచి బదిలీ చేశారు. ఈ కమిటీలోని మిగిలిన ఇద్దరు సభ్యులను కూడా బదిలీ చేశారు. అతని నుంచి విద్యార్థులను రక్షించేందుకు నేను చేయగలిగినదంతా చేశాను. అయితే, ఆ ప్రయత్నంలో విఫలమయ్యానని అలీ వివరించారు.

# కథకు తగ్గ పాత్రను చేయడం ఇష్టం : శ్రీనిహ



చిత్రపరిశ్రమలో ఎంతో మంది ప్రతిభ కలిగిన నటీనటులున్నారని, అలాంటి వారికి సినిమాల్లో అవకాశాలు రాకపోవడం ఎంతో బాధగా ఉందని యువ నటి శ్రీనిహ అన్నారు.'50-50' చిత్రంలో హీరోయిన్ చెల్లెలి పాత్ర ద్వారా తమిళ వెండితెరకు పరిచయమైన శ్రీనిహ 'ఆణ్ దేవతై', 'సైకో', హీరో సంతానం నటించి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న 'ఇంగే నాంగ దాన్ కింగు' వంటి చిత్రాల్లో ముఖ్య పాత్రలు పోషించింది. ప్రస్తుతం '8 తోట్టాగల్' ఫేం వెట్రి, సీనియర్ నటుడు సత్యరాజ్ ప్రధాన పాత్ర లో తెరకెక్కుతున్న సస్పెన్స్ థ్రిల్లర్ జానర్ మూవీలో కీలక పాత్ర పోషిస్తుంది. హీరోయిన్‌గా నటించడానికి అన్ని రకాల అర్హతలున్నప్పటికీ ఆమెకు కేవలం చిన్నచిన్న పాత్రలకే పరిమితమైంది. ఈ క్రమంలో ఇప్పటివరకు తన సినీ ప్రయాణంపై ఆమె స్పందిస్తూ, 'కంటెంట్ బాగుంటే ఎలాంటి పాత్ర అయినా పోషించేందుకు సిద్ధంగా ఉన్నాను. నృత్య శిక్షణ సమయంలో ఉన్నప్పడు తొలిసారి మోడలింగ్‌లో అవకాశం రావడంతో అంగీకరించి అప్పటినుంచి అనేక వాణిజ్య ప్రకటనలో నటించానని తెలిపింది. తర్వాత సినిమాల్లో నటించే అవకాశం వరించిందరని, దర్శక ద్వయం జేడీ-జెర్రీలతో కలిసి పనిచేశానుని తెలిపింది. అయితే ఆ తరహా ఒకే తరహా, గ్లామర్ ఎక్స్‌పోజింగ్ పాత్రలు వరుసగా వస్తుండటంతో వాటిని నిరాకరించానని పేర్కొంది. కథ డిమాండ్ చేస్తే గ్లామర్‌గా నటించడంలో తప్పులేదనీ, కేవలం సినిమా కోసం గ్లామర్‌గా నటించడం ఇష్టం లేదు. వైవిధ్యభరితమైన పాత్రల్లో నటించాలన్నది నా కోరిక. సంతానంతో కలిసి నటించడం మంచి అనుభవం. ఆయన నన్ను కోలీవుడ్ ప్రియాంకా చోప్రాగా వర్ణించడం మరిచిపోలేని అనుభూతి. తమిళ చిత్రపరిశ్రమలో కేవలం హీరోయిన్ పాత్రలకు మాత్రమే కాకుండా, ఇతర పాత్రలకు కూడా తమిళ కళాకారులకు అవకాశాలివ్వాలన్నారు. విలన్‌తో సహా అన్ని రకాల పాత్రలు పోషించేందుకు సిద్ధంగా ఉన్నట్టు ఆమె పేర్కొన్నారు.



సనమ్ శెట్టి

## కోలీవుడ్‌లోనూ క్యాస్ట్ కౌచింగ్

క్యాస్టింగ్ కౌచ్ అంశం వెలుగులోకి వచ్చి బాగా చర్చనీయాంశం అవుతుంది. తాజాగా ఇప్పుడు తమిళ నటి, బిగ్ బాస్ బ్యూటీ సనమ్ శెట్టి కోలీవుడ్‌లోనూ క్యాస్టింగ్ కౌచ్ ఉందంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. దర్శక నిర్మాతల నుంచి సమస్యలు ఎదురవుతున్నాయని ప్రెస్‌మీట్ పెట్టి మరీ వాపోయింది. టెక్నికల్‌గా సమాజం ఎంత మారినా, మహిళలు ఎన్ని ఉన్నత చదువులు చదివినా అన్ని రంగాల్లోనూ మహిళలకు వేధింపులు తప్పట్లేవన్నారు. ఇటీవలే మలయాళ పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్‌పై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదిక గురించి తెలిసి నేను షాకయ్యానని.. అక్కడ ఉన్న అదేవిధమైన పరిస్థితులు తమిళ చిత్ర పరిశ్రమలోనూ ఉన్నాయని పేర్కొంది. ఇక్కడ జరుగుతున్న అకృత్యాలను బయటపెట్టడానికి ఎవరూ ముందుకురారని.. నేనూ ఇలాంటి చేదు సంఘటనలు ఎదుర్కొన్నా అన్నారు.ఇలాంటి సందర్భాలు ఎదురైనప్పుడు.. ఎందుకు మాట్లాడారని చాలామంది అడుగుతున్నారన్నారు. దీంతో అప్పటి పరిస్థితుల రీత్యా కొన్నిసార్లు బయటకువచ్చి మాట్లాడలేక పోతున్నామని సనమ్ తెలిపింది. అయితే.. కొద్ది రోజుల క్రితం కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య ఉదంతం అనంతరం సనమ్ షెట్టి తన సోషల్ మీడియా వేదికగా వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఓ వివాదాస్పద వీడియోను షేర్ చేసింది. మహాలక్ష్మి దేవి పూజను అందరూ జరుపుకుంటున్నామని.. కానీ మన మధ్య నడిచే దేవతలు అత్యాచారానికి, హత్యలకు గురవుతారని, ప్రాణాలు కాపాడే దేవదూత లాంటి ఓ డాక్టర్‌ను అనాగరికంగా హత్య చేస్తే.. కోల్‌కతాలో రీ÷-లకెయిమ్ ది నైట్ అనే ఉద్యమాన్ని ప్రారంభించారు. నేను దానిని చెన్నైలో క్లెయిమ్ ది నైట్‌గా ప్రారంభించాలనుకుంటున్నా అన్నారు. ఈ నిరసనలో నాతో కలిసి బాధితురాలికి న్యాయం చేయడంలో సాయం చేయాలని కోరుతున్నానని శెట్టి ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాక ఓ ఆడపిల్ల అనుమతి లేకుండా తాకడానికి ఎవరికీ అధికారం లేదన్నారు. తాను ఓ నటిని, ఎంటర్‌టైన్ చేయడమే నా వృత్తి అలాగని ఆఫర్ల కోసం శరీరాన్ని అమ్ముకోనంటూ సనమ్ శెట్టి సంచలన వాఖ్యలు చేసింది.దీంతో సనమ్ వాఖ్యలపై ఇప్పుడు సోషల్ మీడియాలో నెగిటివ్ కామెంట్స్ పెడుతూ ట్రోల్ చేస్తున్నారు. ఆమె దృష్టిలో అవకాశాలు లభించిన హీరోయిన్స్ అంతా శరీరాలను సమర్పించుకున్నారా అంటూ వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇదిలాఉండగా 2012లో తమిళంలో వచ్చిన అంబులి అనే సినిమాతో కథానాయికగా అరంగేట్రం చేసిన ఈ మిస్ సౌత్ ఇండియా సనమ్ శెట్టి ఆ తర్వాత తమిళంలో పాతిక సినిమాల వరకు చేసింది.

## పుష్ప-2 పై ర్యూమర్స్ కంటిన్యూ..

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం పుష్ప-2 క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. పుష్పరాజ్‌గా మొదటిపార్ట్‌తో అల్లు అర్జున్ తన నటనతో, సుకుమార్ తన టేకింగ్‌తో ఎంతటి సన్సేషన్ సృష్టించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, యలమంచి రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ చిత్రం నుంచి ఇప్పటి వరకు వచ్చిన రెండు సాంగ్స్ చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి. అంతేకాదు ఈ సినిమా నుంచి వదిలిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు కూడా అనూహ్య స్పందన వచ్చింది. మొదటగా ఈ చిత్రాన్ని ఆగస్టు 15న విడుదల చేద్దామనుకున్నారు. అయితే చిత్రీకరణ బ్యాలెన్స్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పెండింగ్‌గా వుండటంతో డిసెంబర్ 6కు చిత్ర విడుదలను వాయిదా వేశారు. ఇక అప్పటి నుంచి ఈ చిత్రంపై పలు రూమర్స్ వస్తున్నాయి, అల్లు అర్జున్, సుకుమార్‌ల మధ్య గొడవలు, ఈ సినిమా మళ్లీ వాయిదా వేస్తారు. సమ్మర్‌కు రిలీజ్ చేశారు. ఇలా రకరకలా ఊహాగానలు ఈ చిత్రంపై వున్నాయి. అంతేకాదు మెగాస్టార్ ఫ్యామిలీకి, అల్లు ఫ్యామిలీకి మనస్పర్థలు వచ్చాయని అల్లు అర్జున్ తన ఫ్రెండ్ కోసం వైసీపీ అభ్యర్థిని సపోర్ట్ చేయడంతో బన్నీని మెగా క్యాంప్ దూరం పెట్టిందని ఇలా రకరకాల ప్రచారాలు వున్నాయి. అయితే ఇవన్నీ అసత్య ప్రచారాలన్నీ పలు సార్లు మెగాస్టార్ కాంపౌండ్, అల్లు ఫ్యామిలీ వాళ్లు చెప్పినా.. రూమర్స్ ఆగడం లేదు.





## భారతీయ చిత్రపరిశ్రమపై చిన్నచూపు: రిషబ్ శెట్టి

బాలీవుడ్ చిత్రపరిశ్రమపై కాంతార హీరో సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో భారతదేశాన్ని బాలీవుడ్ చిత్రాలు తక్కువ చేసి చూపిస్తున్నాయన్నారు. ఇటీవలే ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారతీయ సినిమాలు, ముఖ్యంగా బాలీవుడ్ చిత్రాలు భారతదేశాన్ని తక్కువ చేసి చూపిస్తున్నాయి. ఈ కళాత్మక చిత్రాలను గ్లోబల్ ఈవెంట్‌లకు ఆహ్వానిస్తారు. రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతారు. నా దేశం, నా రాష్ట్రం, నా భాష.. వీటన్నింటి గురించి సానుకూలంగా ఎందుకు చూపించకూడదు..? దేశం గర్వపడేలా సినిమాలు తీయాలని ప్రయత్నిస్తున్నాను. నా సినిమాల ద్వారా భారతదేశాన్ని పాజిటివ్ నోట్‌లో చూపించాలనుకుంటున్నా' అని చెప్పుకొచ్చారు. రిషబ్ శెట్టి చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ రిషభ్ శెట్టి తెరకెక్కించిన 'కాంతార' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎంతటి ప్రభంజనం సృష్టించిందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. 70వ జాతీయ చలనచిత్ర పురస్కారాల్లోనూ ఈ చిత్రం సత్తా చాటింది. ఈ సినిమాలో నటనకు గానూ రిషబ్ షెట్టి ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు గెలుచుకోవడమే కాకుండా.. ఉత్తమ ప్రేక్షక ఆదరణ అందించిన చిత్రంగా కాంతార నిలిచింది. దీంతో రిషబ్ శెట్టిపై ప్రశంసల వర్షం కురుస్తోంది.




## సరిపోదా శనివారం... మీ అందరితో కలసి చూస్తా

నాని హీరోగా నటించిన సరికొత్త చిత్రం 'సరిపోదా శనివారం' వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కింది. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలక పాత్రలో నటిస్తున్నారు. ఆగస్టు 29న విడుదల కానుంది. ఈనేపథ్యంలోనే చిత్రబృందం తాజాగా హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించింది. ఇందులో పాల్గొన్న నాని సినిమా గురించి పలు ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. అభిమానులను ఉద్దేశించి నాని మాట్లాడుతూ.. 'మన మధ్య ఒక నమ్మకం, బంధం ఉంది. మన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే సినిమా ఇది. ఇప్పుడే చెబుతున్నా సినిమా హాళ్లు.. సినిమా హాళ్లలా ఉండవు. కాన్సర్ట్స్‌లా మారనున్నాయి. జేక్స్ బిజోయ్ మ్యూజిక్ అదరగొట్టేస్తున్నారు. ఈ చిత్రాన్ని మీ అందరికీ చూపించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. సుదర్శన్ 35 ఎంఎంలో మీ అందరితో కలిసి సినిమా చూస్తా. నాతో సినిమా చూడ్డానికి వచ్చే ప్రతి అభిమాని చేతికి ఇలాంటి వస్త్రాన్ని కట్టుకుని రావాలి. కలుద్దాం. కలిసి సెలబ్రేట్ చేసుకుందాం. 24న ప్రీ రిలీజ్ జరగనుంది. ఆరోజు చాలా విశేషాలు చెబుతాం అని అన్నారు. అనంతరం దిల్‌రాజు మాట్లాడుతూ.. ఎస్.జె.సూర్య గురించి ముఖ్యంగా చెప్పాలి. 'గేమ్ ఛేంజర్' షూట్‌లో ఆయన ఎక్కువగా 'సరిపోదా శనివారం' గురించే మాట్లాడుతున్నారు. ఈ సినిమా విశేషాలను చెబుతున్నారు. దీనికి సంబంధించిన విషయాలను నాకు తరచూ షేర్ చేసినందుకు ఆయనకు థాంక్స్ చెప్పాలి.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com